నయవంచకులు

పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరిట బురిడీ

సిటీబ్యూరో, మే 22 (నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో ఓ ప్రైవేట్ ఉద్యోగికి సైబర్‌నేరగాళ్లు బురిడీ కొట్టించారు. పార్ట్‌టైమ్ ఉద్యోగాలంటూ వాట్సాప్‌కు వచ్చిన మెసేజ్‌ను చూసిన మల్కాజిగిరికి చెందిన ఓ ఉద్యోగి లింక్‌ను క్లిక్ చేశాడు. దీంతో అది టెలిగ్రామ్‌లో ఉన్న గ్రూప్‌నకు వెళ్లింది, అందులో పార్ట్‌టైమ్ ఉద్యోగంలో టాస్క్‌లుంటాయని, గూగుల్ రివ్యూస్ రాయాలంటూ సూచనలు చేశారు. మొదట కొన్ని టాస్క్‌లు చేయండి అంటూ ట్రయల్ ఇచ్చి ఆ తరువాత రూ. 150 రూపాయలు బాధితుడి ఖాతాలోకి వేశారు. నమ్మిన బాధితుడు టాస్క్‌ల కోసం మొదట రూ. 10 వేలు చెల్లించాడు, అందులో కొంత లాభం అంటూ నేరగాళ్లు చెల్లించారు. ఇంకా వాళ్లపై నమ్మకం రావడంతో పెట్టుబడి లక్షలకు వెళ్లింది. ఇలా దఫ దఫాలుగా రూ. 5 లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దీంతో బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పది శాతం వాటా ఇస్తానంటూ మోసం

కాంతిదత్ తొనంగిపై మరో ఫిర్యాదు

బంజారాహిల్స్,మే 22: పెట్టుబడుల పేరుతో సినీతారలు, వ్యాపారులను కోట్లా దిరూపాయలు మోసం చేసిన సస్టెయిన్ కార్ట్ వ్యవస్థాపకుడు కాంతిదత్ తొనంగి తనను మోసం చేశారంటూ మరో బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సస్టెయిన్ కార్ట్, తృతీయ జువెలర్స్ తదితర సంస్థల్లో పెట్టుబడులు పెడితే భారీ లాభాలు ఇస్తామంటూ నమ్మించిన కాంతిదత్ తోనంగిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌తో పాటు సీసీఎస్‌లో చీటింగ్ కేసులు నమోదైన సంగతి తెలిసిందే. కాగా సోమాజిగూడకు చెందిన వ్యాపారి కాముని అక్షయ్‌కి 2023 అక్టోబర్‌లో పరిచయం అయిన కాంతిదత్ తాను నగరంలోని పలు ప్రాంతాల్లో నవామీ పాటిస్సెరీ పేరుతో కాఫీషాపులు ప్రారంభిస్తున్నామని నమ్మించాడు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖాజా గూడ ప్రాంతాల్లో ప్రారంభిస్తున్న ఈ వ్యాపారంలో 10 శాతం పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయంటూ తెలిపాడు. దీంతో అతడి మాటలు నమ్మిన అక్షయ్ .. కాంతిదత్ సూచనల మేరకు అతడి తల్లి శ్రీదేవి తొనంగి అకౌంట్‌లోకి రూ.15.5లక్షలు, డ్రైవర్ హరీశ్ అకౌంట్‌లోకి రూ.20లక్షలు పంపించాడు. మిగిలిన మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాడు. 10శాతం వాటా ఇస్తున్నట్లు అగ్రిమెంట్ ఇచ్చిన కాంతిదత్ డబ్బులు తీసుకున్న తర్వాత ఆరునెలలు కాఫీ షాపు నడిపించి ఎలాంటి సమాచారం లేకుండా ఖాళీ చేశాడు. మోసపోయినట్లు గుర్తించిన అక్షయ్ గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో హీరోయిన్లు కీర్తి సురేశ్,కాజల్ అగర్వాల్ తదితర హీరోయిన్లతో పాటు ప్రముఖ డిజైనర్ శిల్పారెడ్డిని సైతం కాంతిదత్ మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో తృతీయ జ్యువెలర్స్‌లో భాగస్వామ్యం పేరుతో తిప్పల శ్రీజ అనే మహిళతో రూ.2.5కోట్లు వసూలు చేసి మోసం చేయడంతో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా ఈఏడాది ఫిబ్రవరిలో సౌజన్య జూపల్లి అనే మహిళను రూ.4.5కోట్ల మేర మోసం చేయడంతో సీసీఎస్‌లో నమోదైన కేసులో సైతం కాంతిదత్ తొనంగి అరెస్టయ్యాడు.

వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ డీసీపీ సురేశ్ కుమార్

- ప్రేమ పేరుతో లోబర్చుకొని..
- వేర్వేరు చోట్ల యువతి, బాలికపై లైంగిక దాడి
- నిందితుల అరెస్టు.. రిమాండ్

కుత్బుల్లాపూర్, మే 22: రెండేండ్ల కిందట ప్రేమ పేరుతో బాలికను వైజాగ్ తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. గురువారం బాలానగర్‌లో విలేకరుల సమావేశంలో డీసీపీ సురేశ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. బాలానగర్ ప్రాంతానికి చెందిన బాలిక(13)కు సైనిక్‌పురి యాప్రాల్ కు చెందిన రాబిన్‌సన్ 2023లో ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఇంట్లోంచి డబ్బులు తీసుకురావాలని తెలుపడంతో బాలిక రూ.30వేలు తీసుకుని వచ్చింది. రాబిన్సన్ బాలికను విశాఖపట్నం తీసుకువెళ్లి ఓ గదిలో ఉంచి ఆమెపై బలవంతంగా రెండుసార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. తిరిగి బాలికను సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో వదిలిపెట్టి పరారయ్యాడు. బాలిక తల్లిదండ్రులు బాలానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు రాబిన్‌సన్‌పై కిడ్నాప్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. కాగా బుధవారం సికింద్రాబాద్ లోని బంధువుల ఇంటి వద్ద రాబిన్‌సన్ ఉన్నట్లు పోలీసులు సమాచారం అందుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు, ఎస్ఐ వినోద్ కుమార్, సీహెచ్ కృష్ణయ్య, ఎండీ బఢీర్, శ్రీనివాస్‌లను డీసీపీ అభినందించి రివార్డులు అందజేశారు.

లైంగికదాడి కేసులో యువకుడు ..

బంజారాహిల్స్,మే 22: ప్రేమపేరుతో యువతిని లోబర్చుకుని పలుమార్లు లైంగికదాడికి పాల్పడడంతో పాటు తీవ్రంగా హింసించిన ఘటనలో నిందితుడిని ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. కాజాగూడ ప్రాంతానికి చెందిన యువతి(28)కి ఫిలింనగర్‌లోని సినార్ కాలనీకి చెందిన అర్చిత్ పసుపులేటి(31) అనే యువకుడు రెండేళ్ల క్రితం పరిచయమయ్యాడు. ప్రారంభంలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా చాటింగ్ చేసుకున్న వీరిద్దరి పరిచయం ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె గర్భవతి కావడంతో పెళ్లికి టైమ్ ఉందంటూ అబార్షన్లు చేయించాడు. అనారోగ్యానికి గురైన యువతిని సూటిపోటి మాటలతో వేధిస్తుండడం, స్నేహితుల ముందు చులకన చేసి మాట్లాడడం ప్రారంభించాడు. పెళ్లి చేసుకోవాలని యువతి కోరగా తాను కేవలం సహజీవనం మాత్రమే చేయాలనుకున్నానని, ఇద్దరం ఎంజాయ్ చేసి ఎవరి దారి వారు చూసుకోవాలని అర్చిత్ చెప్పడంతో ఇంటివద్దకు వెళ్లి నిలదీయగా అతడి కుటుంబ సభ్యులు తరిమివేశారు. బాధితురాలు రెండ్రోజుల క్రితం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం నిందితుడు అర్చిత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

నిందితుడు అర్చిత్(ఫైల్)

ఫిబ్రవరిలో కేసు ఎందుకు పెట్టలేదు..?

ఇదిలా ఉండగా.. బాధిత యువతి తనకు జరిగిన అన్యాయంపై ఫిబ్రవరిలోనే ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొనడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రముఖులు నివాసం ఉంటున్న సినార్ కాలనీలో తీవ్ర అనారోగ్యంతో అర్చిత్ ఇంటికి వెళ్లిన తనను అతడి స్నేహితులు కావ్యా పొట్లూరి, ఆదిత్య సయ్యపరాజు తరిమికొట్టారని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు పెడుతున్న తాను అపస్మారకస్థితిలోకి చేరుకునే దశలో పెట్రోలింగ్ పోలీసులు కాపాడి అపోలో ఆస్పత్రిలో చేర్చారంటూ బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఫిబ్రవరి 24 నుంచి 26 దాకా తాను అపోలో ఆస్పత్రిలో ఉన్నానని డిశ్చార్జ్ అయిన తరవాత నేరుగా ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయాలను చెప్పడంతో పాటు సాక్ష్యాలను చూపించినా ఏ మాత్రం పట్టించుకోలేదంటూ బాధితురాలు ఆరోపించారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేయకపోవడంతో పాటు ఏకంగా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బాధితురాలి చేత రాజీ పత్రం రాయించారనే ఆరోపణలను అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై లోతుగా విచారించి తగిన చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది.

ఆన్‌లైన్ ట్రేడింగ్‌తో సైబర్ మోసం

బంజారాహిల్స్,మే 22: ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో నమ్మించి డబ్బులు దండుకున్న ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని జహీరానగర్‌లో నివాసం ఉంటున్న సఫ్రీన్ అహ్మద్ అనే గృహిణి రెండు రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూస్తున్న సమయంలో ఆన్‌లైన్ ట్రేడింగ్‌ద్వారా ఇంట్లో ఉండే డబ్బులు సంపాదించవచ్చు అంటూ ప్రకటన కనిపించింది. లింక్‌ను క్లిక్ చేయగా దానిలో సూచించిన మేరకు వాట్సాప్ ట్రేడింగ్ కోసం మూడు దఫాలుగా రూ.65వేలు సఫ్రీన్ అహ్మద్ పంపించింది. డబ్బులు పంపిన తర్వాత లింక్ కనిపించకపోవడంతో పాటు ఎవరూ స్పందించకపోవడంతో తాను సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన బాధితురాలు గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్నేహితుడి వాట్సాప్ డీపీతో ..

స్నేహితుడి వాట్సాప్ డీపీతో వచ్చిన మెసేజ్ ద్వారా రూ.98వేలు కాజేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని అమృతా వ్యాలీలో నివాసం ఉంటున్న సయ్యద్ నవాజ్ హుస్సేన్ అనే వృద్ధుడికి రెండునెలల క్రితం గుర్తుతెలియని ఫోన్ నంబర్ నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అతడి స్నేహితుడి డీపీతో వచ్చిన మెసేజ్‌లో అర్జెంట్‌గా మెడికల్ ఎమర్జెన్సీ ఉందని, తన నెంబర్‌కు రూ.98వేలు పంపించాలని ఆగంతకుడు కోరాడు. నవాజ్ హుస్సేన్ గూగుల్ పే ద్వారా డబ్బులు పంపించాడు. కాసేపటికి స్నేహితుడికి కాల్ చేసి వాకబు చేయగా తాను ఎలాంటి మెసేజ్ చేయలేదని చెప్పడంతో సైబర్ మోసానికి గురైనట్లు తేలడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వివరాలు వెల్లడిస్తున్న మహంకాళి పోలీసులు

బండరాయితో మోది వ్యక్తి హత్య

నిందితుడి అరెస్ట్

బేగంపేట్, మే 22: పుట్‌పాత్‌పై పడుకునే సమయంలో స్థలం కోసం ఇద్దరి వ్యక్తుల మధ్య ఘర్షణ చెలరేగడంతో ఓ వ్యక్తి మరో వ్యక్తిని బండరాయితో మోది హత్య చేశాడు. గురువారం విలేకరుల సమావేశంలో మహంకాళి పోలీసులు వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ పాత మంజు టాకీస్ ఎదురుగా ఉన్న జేకే ఫర్నిచర్ వద్ద ఓ యాచకుడు (55) ప్రతి రోజు నిద్రిస్తుంటాడు. అదే స్థలంలో మారేడ్‌పల్లి గాంధీ నగర్‌కి చెందిన శివ కూడా నిద్రిస్తుంటాడు. ఈ నెల 18న రాత్రి ఇద్దరు పడుకునేందుకు అక్కడికి వచ్చి మద్య మత్తులో ఘర్షణ పడ్డారు. కోపోద్రిక్తుడైన శివ యాచకుడిపై బండరాయి, కట్టెతో దాడి చేయగా అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని యాచకుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. సీసీ పుటేజీ ఆధారంగా నిందితుడు శివను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ పరుశురాం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

బండ్లగూడ, మే 22: వాహనం ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రెస్టేజ్ విల్లాస్ వద్ద ఓ వృద్ధురాలు (86) రోడ్డు దాటుతుండగా వాహనం ఢీ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

మరో చోట విద్యార్థి ..

సికింద్రాబాద్, మే 22: రోడ్డు ప్రమాదంలో ఐటీఐ విద్యార్థి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఐటీఐ చదువుతున్న దోమతోట అభిషేక్ అను విద్యార్థి ప్రాక్టికల్స్ కోసం దిల్‌సుఖ్ నగర్‌కు ఉదయం ఇంటి నుంచి తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. తిరిగి వస్తుండగా మధ్యాహ్నం మాణికేశ్వర్ నగర్ కమాన్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందాడు. సికింద్రాబాద్ లో ని న్యూ బోయిగూడ ప్రాంతంలో నివాసం ఉంటున్న తల్లిదండ్రులు శిరీష, కిరణ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే అభిషేక్ మృతి చెందినట్లు పారామెడికల్ సిబ్బంది తెలిపారు. దీంతో మృతదేహాన్ని అంబులెన్స్ లో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓయూ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

బేగంపేట్, మే 22: రోడ్డుపై వెళ్తున్న ఆర్టీసీ బస్సు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన గురువారం బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట రసూల్‌పుర జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సు పంజాగుట్ట వైపు వెళుతుండగా మతిస్థిమితం లేని ఓ యాచకుడు బస్సు వెనుక టైర్ల కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న బేగంపేట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడికి సంబంధించిన బంధుమిత్రులు ఎవరైనా ఉంటే బేగంపేట పోలీసులు సంప్రదించాలని వారు కోరారు.

పోలీసు కస్టడీకి శ్రావణ్‌కుమార్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 22 (నమస్తే తెలంగాణ) : ఓ మీడియా సంస్థ ప్రతినిధి శ్రావణ్‌కుమార్‌ను ఒక్కరోజు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ 12వ అదనపు చీఫ్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం సాయంత్రం 5.30 గంటలలోపు తప్పనిసరిగా కోర్టు ఎదుట హాజరుపర్చాలని ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను ఏకీభవిస్తూ నిందితుడిని కేవలం ఒక్కరోజుకు మాత్రమే అప్పగిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. ఉదయం చంచల్‌గూడ జైలునుంచి సీసీఎస్ పోలీసులు నిందితుడిని పోలీసు కస్టడీకి తరలించి విచారణ పూర్తిచేసిన తర్వాత కోర్టుకు హాజరుపర్చనున్నారు. రూ. 6,58,47,883 కోట్ల డబ్బును అఖండ్ ఇన్ఫ్రాటెక్ ఇండియా ప్రై.లి.కు చెల్లించకుండా, ఇనుప ఖనిజాన్ని కూడా సరఫరా చేయకుండా తమ కంపెనీని శ్రావణ్ మోసం చేశాడని ఆకర్ష్ క్రిష్ణ సీసీఎస్ పోలీసులను ఆశ్రయించాడు. శ్రావణ్‌కుమార్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసి కోర్టు ఎదుట హాజరుపర్చగా 14రోజులపాటు జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక నేరాలను తీవ్రంగా పరిగణించాలని, నిందితుడు సాక్షులను ప్రభావితం చేసే అవకాశాలు మెండుగా ఉంటాయని అధికారులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

కల్లు తాగించి ఆభరణాలు చోరీ

చిక్కడపల్లి, మే 22: కళ్లు తాగించి నగదును, బంగారు ఆభరణాలను దోచుకున్న నిందితురాలిని పోలీసులు అరెస్టు చేశారు. గురువారం సాయంత్రం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో డీఐ శంకర్, ఎస్ఐ మౌనిక వివరాలను వెల్లడించారు. ముషీరాబాద్ మహాత్మానగర్ కాలనీకి చెందిన సత్యమ్మ జీహెచ్ఎంసీలో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తుంది. మల్లేపల్లి దోభీ ఘాట్ అప్జల్ సాగర్‌కు చెందిన నిందితురాలు కొంతం సోనీ (షహనాజ్ బేగం)జనవరి 17న సత్యమ్మను చిక్కడపల్లిలోని కల్లు షాప్‌నకు తీసుకెళ్లి కల్లు తాగించింది. సత్యమ్మ మత్తు లోకి జారుకోగానే ఆమె వద్ద ఉన్న రూ.20,000 నగదు, మొబైల్, బంగారు, వెండి ఆభరణాలు, ఏటీఎం, ఈఎస్ఐ, ఇల్లు ,అల్మారి కీలను బలవంతంగా తీసుకుని సత్యమ్మను మెహదీపట్నంలో పడేసింది. సత్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి నిందితురాలిని గురువారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

వృద్ధుడు అదృశ్యం

సైదాబాద్, మే 22:వృద్ధుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరస్వతీనగర్ కాలనీలో నివసించే కంబాలిపల్లి జలంధర్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం ఇంటి వద్దకు వచ్చిన ఆటో రిక్షాలో బ్యాగ్ తీసుకుని ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిపోయాడు. అతడి సోదరుడు రణధీర్ రెడ్డి మరో వ్యక్తి రాత్రి ఇంటికి వచ్చి చూడగా అతడు కనిపించలేదు. తాళం చెవితో ఇల్లు తెరిచి చూడగా తన వద్ద ఉన్న ఫోన్, ఇతర పత్రాలన్నీ వదిలేసి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం మంగళవారం వివిధ ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



జలంధర్ రెడ్డి (ఫైల్)

అధిక రాబడి పేరుతో టోకరా

ఢిల్లీలో నిందితుడి అరెస్టు

సిటీబ్యూరో, మే 22(నమస్తే తెలంగాణ):అధిక రాబడి పేరుతో అమాయకుల నుంచి రూ.4.48కోట్లు వసూలు చేసి పరారైన వ్యక్తిని సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు ఢిల్లీలో అరెస్టు చేశారు. డీసీపీ ప్రసాద్ కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన జితేందర్ చౌబే వృత్తిరీత్యా మిలటరీ కాలేజ్‌లో ఎలక్ట్రీషియన్. 2018లో పదవీ విరమణ పొంది బొల్లారంలో నివాసముంటూ ఎక్స్‌సర్వీస్ మెన్‌గా స్థానికులతో పరిచయాలు పెంచుకుని వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నాడు. జేకే ఎంటర్‌ప్రైజెస్, సౌమ్యశ్రీ హాస్పిటల్, కార్తీక్ లాజిస్టిక్స్ అనే పేర్లతో అల్వాల్‌లో పలు సంస్థలను ప్రారంభించాడు. ఎవరైనా పెట్టుబడులు పెడితే వారికి ప్రతి నెలా 5 శాతం రాబడి చెల్లిస్తానంటూ నమ్మబలికాడు. నిఖా క్రమంలో నిందితుడు అమాయక ప్రజల నుంచి రూ.4.48కోట్లు వసూలు చేసి కొన్ని నెలల వరకు సాఫీగానే రాబడి చెల్లించాడు. కాగా గత సంవత్సరం డిసెంబర్‌లో కంపెనీ బోర్డు తిప్పేసి బాధితులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. దీంతో రూ.2లక్షల వరకు పెట్టుబడి పెట్టిన చంద్రావతి దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఈఓడబ్ల్యూ పోలీసులు నిందితుడిని ఢిల్లీలో అరెస్టు చేశారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

చిక్కడపల్లి, మే 22: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. పలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్లో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు వీరయ్య, సీపీఐ కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ కార్యవర్గ సభ్యులు హనుమేష్, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు వేములపల్లి వెంకట రామయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు సుధాకర్, నరహరి, సీపీఐ (ఎంఎల్) నాయకుడు ప్రసాద్, వామపక్ష నాయకులు గోవర్ధన్, వెంకటేశ్వరరావు, ఎస్ఎల్ పద్మ, ప్రదీప్, వెంకటేష్, స్టాలిన్, చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల హత్యాకాండను ఆపాలి

వారితో వెంటనే శాంతిచరచలు జరపాలి • ఇప్పు జాతీయ కన్వీనర్ షేక్ షావలి

జవహర్‌నగర్, మే 22: మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు, జంగ్ పత్రిక సంపాదకుడు నవీన్, మరో 25 మంది మవోయిస్టులను ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో దారుణంగా చంపడం దుర్మార్గమని, ఇవి ముమ్మాటికి రాజకీయ హత్య లేనని ఇప్పు జాతీయ కన్వీనర్ షేక్ షావలి స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో మవోయిస్టులను హత్య చేయడం దారుణమని, ఆయా హత్యలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం షేక్ షావలి ఒక ప్రకటన విడుదల చేశారు. నంబాల కేశవరావు మృతిపై దేశ ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ.. మావోయిస్టులపై సాధించిన అతి పెద్ద విజయంగా కీర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు, మధ్య భారతదేశంలో గత 16నెలలుగా వందలాది ఆదివాసీయులను పొట్టన పెట్టుకున్న వారికి పెద్ద తేడా ఏముందో చెప్పాలని ప్రశ్నించారు. ఆదివాసీల హక్కుల రక్షణ కోసం పోరాడుతున్న మవోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పలుమార్లు ప్రకటించినప్పటికీ, ఆపరేషన్ కగార్ పేరుతో హత్యకాండకు మొగ్గుచూపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయమై దేశంలోని మేధావులు, కవులు, రాజకీయ పార్టీలు వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. అడవిలోని జీవరాశులను, పర్యావరణాన్ని దెబ్బతీసే కుట్రపూరితమైన చర్యలను ప్రతి పౌరుడు సంఘటితంగా ఎదుర్కోవాలని షావలి పిలుపునిచ్చారు.

ట్రాఫిక్ తగ్గించేందుకు చర్యలు

రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న సీపీ అవినాశ్ మహంతి

కేపీహెచ్‌బీ కాలనీ, మే 22: నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి తెలిపారు. గురువారం జేఎన్టీయూహెచ్ చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ పనులను సీపీ అవినాశ్ మహంతి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూహెచ్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించే దిశగా యూనివర్సిటీ మూలమలుపు వద్ద గోడను తొలగించామని తెలిపారు. దీంతో వాహనాలు సులువుగా వెళ్లేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ గుణశేఖర్, మేడ్చల్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వీరన్న, కేపీహెచ్‌బీ కాలనీ సీఐ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank) # 4-1-441, Troop Bazar, Hyderabad-500 001.
BRCC, Bkg. Department. Ph.: 040-24685557, https://tgcab.in/

239th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **30.05.2025.** The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between **01.00 PM** and **01.30 PM** and the auction will begin **at 01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **23.05.2025.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

DILSUKHNAGAR BRANCH: 787/27442, Mr R.Chandra Sekhar Reddy, House No.1-107, Ragannaguda, Hayathnagar, Hyd. **CHARMINAR BRANCH:** 787/38880, Mr Mohd Abdul Waheed, H.No.17-8-604/C, Chanchalguda, Hyd. **VENGAL RAO NAGAR BRANCH:** (1) 787/27929, Mr Sanam Venkata Ramana Reddy, P.No.62, F.No.303, JK Residency, Sriram Nagar Colony, BK Guda, Ameerpet, Hyd. (2) 787/27936, Mr Mohd Saleem, H.No.8-3-228/1280/534, Jawahar Nagar, Yousufguda, Hyd. **UPPAL BRANCH:** (1) 785/1616, Ms Mucherla Triveni, H.No.8-43/8/U/24, Balaji Hills, Boduppal, Hyd. (2) 785/1648, Mr Vishwa Rupa Chary, P.No.172, Sri Rama Colony, Ramanthapur, Hyd. **SAROOR NAGAR BRANCH:** 787/6168, Mrs Bandela Sandhya Rani, P.No.58, Indira Hills, Saroornagar, Hyd. **BADANGPET BRANCH:** 787/6931, Mr S.Ramesh, P.No.12, Vashanth Vihar, Badangpet, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740. NT-342951

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ